# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -65 పేజీలు - 08 వెల - 06/-

మంగళవారం 17 జూన్ 2025


## మోదీకిసైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

- భారతీయులందరికీ దక్కిన గౌరవమన్న ప్రధానమంత్రి
- ఇరుదేశాల మైత్రికి ఈ పురస్కారం అంకితమని వ్యాఖ్య
- భారత్-సైప్రస్ బంధం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని పర్యటన



2లో

## నిలకడగా సోనియా ఆరోగ్యం

- సోనియాగాంధీ హెల్త్ బులెటిన్ విడుదల
- ఉదర సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరిన సోనియాగాంధీ
- సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు
- వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్టు వెల్లడి



2లో

# యోగా డే వరల్డ్ రికార్డుకు రెడీ



## విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన

### -అధికారులకు పలు సూచనలు చేసిన బాబు



- విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా భారీ యోగా కార్యక్రమం
- జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ
- సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశం
- కార్యక్రమానికి ముందు మాక్ యోగా నిర్వహించాలని అధికారులకు సూచన

విశాఖపట్నం, **జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.
సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మిగతాది 2లో...

# డిజిటల్ గా జనగణన



- గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర హోంశాఖ
- రెండు దశల్లో గణన, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం

**జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** దేశవ్యాప్తంగా 16వ జనాభా గణనకు సంబంధించి కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది 8వ జనగణన కావడం గమనార్హం. ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో డిజిటల్ గా నిర్వహించి, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మిగతాది 2లో...

## జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు ఆంక్షలు

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

2లో



# నేటినుంచే రైతుభరోసా

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండావర్తింపు
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, **జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం.

మిగతాది 2లో...






3లో

## పశు వైద్యం పడకేసి పరిశుభ్రత గాలికొదిలేసి

## పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

- విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా
- ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

,విశాఖపట్నం, **జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :**వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే... మిగతాది 2లో...



## ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

- ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్



2లో

# మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

**జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం సైప్రస్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను ప్రధాని మోదీ అందుకున్నారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రధాని మోదీకి అందజేశారు. ఈ గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిందని, ఇది ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన సాంస్కృతిక సంబంధాలకు, సోదరభావానికి, వసుధైక కుటుంబం అనే భావనకు నిదర్శనమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ పురస్కారాన్ని అందుకున్న అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, సైప్రస్ ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును భారత్-సైప్రస్ దేశాల మధ్య ఉన్న చిరకాల స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ



గుర్తింపు ఇరు దేశాల శాంతి, భద్రతలు, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత, శ్రేయస్సు వంటి అంశాలపై పరస్పర నిబద్ధతను మరింతగా పటిష్టం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారత్-సైప్రస్ మధ్య క్రియాశీల భాగస్వామ్యం సరికొత్త శిఖరాలకు చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలు తమ పురోగతిని బలోపేతం చేసుకోవడమే కాకుండా, ప్రపంచంలో సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి కూడా తమ వంతు సహకారం అందిస్తాయని ఆయన తెలిపారు.

ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా సైప్రస్ చేరుకున్నారు. లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదరంగా స్వాగతం పలికారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన భారత్, సైప్రస్ సంబంధాలలో ముఖ్యమైన ప్రగతికి దోహదం చేస్తుందని, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాలలో కలిసి పనిచేసే అవకాశాలు మరింతగా పెరుగుతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సైప్రస్ పర్యటన ముగించుకున్న అనంతరం, ప్రధాని మోదీ కెనడాకు వెళతారు. అక్కడ జీ7 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఆ తర్వాత క్రొయేషియాకు వెళ్లనున్నారు.

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

హైదరాబాద్, **జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేడు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తిప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే..



÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రొటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్టాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్టాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.

# యోగా డే వరల్డ్ రికార్డుకు రెడీ

(మొదటి పేజి తరువాయి)
ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు. పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "యోగా నిర్వహణలో మనం



ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు వెల్లడించారు. "ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. "మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం" అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం" అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు.

# డిజిటల్‌గా జనగణన

(మొదటి పేజి తరువాయి)
జనగణనలో భాగంగా తొలిసారి కులాల వారీగా కూడా గణాంకాలను సేకరించనున్నారు. ఈ సమగ్ర ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పనిచేయనున్నారు. వీరికి సహాయంగా మరో 1.34 లక్షల మంది ఇతర సిబ్బంది కూడా ఈ విధుల్లో పాలుపంచుకోనున్నారు.

జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఈసారి పూర్తిగా డిజిటల్ రూపంలో జరగనుంది. గణన సిబ్బంది ట్యాబ్లెట్ పరికరాల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. అంతేకాకుండా, ప్రజలు తమ వివరాలను తామే సొంతంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించనుంది. ఇందుకోసం ప్రత్యేక పోర్టళ్లు, మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకురానుంది.

సేకరించిన సమాచారం యొక్క భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. డేటా సేకరణ, బదిలీ మరియు నిల్వ ప్రక్రియలను అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో నిర్వహిస్తామని తెలిపింది. 15 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక సమాచారాన్ని అందించనుంది.

# నేటినుంచే రైతుభరోసా

(మొదటి పేజి తరువాయి)
ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

(మొదటి పేజి తరువాయి)
వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు. వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీనిని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ ఫుల్‌గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు.

# జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు ఆంక్షలు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

గుంటూరు, **జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించ నున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్ళారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టి నల్ల బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్ళే రాళ్ళు వేసి మావాళ్ళ మీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు ÷ర్ అయ్యారు. అయితే,పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. జగన్ వెళ్తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టే వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్తున్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్ళాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. మీరు ఎన్నాళ్లు అనిచి వేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు మంచితనాలు చాలా చూశాం.. భయపడితే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

# నిలకడగా సోనియా ఆరోగ్యం

**జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ (78) అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

న్న రాత్రి సోనియాగాంధీకి అస్వస్థతగా అనిపించడంతో, ఆమె వ్యక్తిగత సిబ్బంది వెంటనే స్పందించి ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా ఆమె ఉదర సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నిన్న రాత్రి 9 గంటల సమయంలో ఆమెను ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో చేర్పించినట్లు గంగారామ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. "సోనియాగాంధీ ఉదర సంబంధిత సమస్య కారణంగా నిన్న రాత్రి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. వైద్యుల బృందం ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోంది" అని డాక్టర్ అజయ్ స్వరూప్ ఈరోజు విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.







# పశు వైద్యం పడకేసి పరిశుభ్రత గాలికొదిలేసి





**అనంతపురం ప్రతినిధి, జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా రైతులు పాడి పరిశ్రమతో జీవనం సాగిస్తున్నారు.జూదంలా మారిన వ్యవసాయాన్ని నమ్ముకుని ఎంతోమంది రైతులు నట్టేట మునిగిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి బలవర్మరణాలకు పాల్పడుతున్నారు. లాభ సాటిగా లేని వ్యవసాయానికి ప్రత్యామ్నాయమే పాడి పరిశ్రమ మేలంటూ రైతులు భావించారు. ఈ నేపథ్యంలో పశువులకు సీజనల్ వ్యాధులు ప్రబులుతుంటాయి.

రైతులు పశువులకు సోకే వ్యాధుల నుంచి రక్షించుకోవడానికి పశు వైద్యశాలలకు చికిత్స కోసం వెళుతుంటారు. వేలాది రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన ఆవులు గొర్రెలు వ్యాధులతో మృత్యువాత పడుతున్నాయి.

ఇదిలా ఉండగా పాడిపశువులు మరణిస్తే ప్రభుత్వం అందించే పశుబీమా పథకం పూర్తిగా నీరుగార్చారు.

దీనితో పాటు మేకలు గొర్రెలు పొట్టేలుకు కూడా పూర్తిగా బీమా వర్తింప చేయలేకపోయారు. అయితే పశు వైద్యశాలలు అసౌకర్యంతో కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో పశు వైద్యం పడకేసి – పరిశుభ్రత గాలికొదిలేసినట్టు ఉంది.

అయితే పశు వైద్యులు సమయపాలన పాటించకపోవడం ఆసుపత్రి ఆవరణాలు పరిశుభ్రంగా నిర్వహించలేక పోతున్నారు. అనేక సమస్యలతో పశు వైద్యశాలలన్నీ సమస్యల వలయంలో చిక్కుకున్నాయి.

## అరకొరగా మందులతోనే వైద్యం

పశువుల ఆసుపత్రులలో అరకొరగానే మందులు ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు గొర్రెలు మేకలు పొట్టేలు కుక్కలు మూగజీవాలకు వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చిన ప్రజలు అరకొరగా వైద్యం అందడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.

## నిరుపయోగంగా. శిథిలావస్థ భవనాలు

పశు వైద్యశాలలో నిరుపయోగంగా కొన్ని భవనాలు , శిథిలావస్థలో కొన్ని భవనాలు పర్యవేక్షణ లోపంతో పశువుల వైద్య నిర్వాహకులు. ఆసుపత్రి ఆవరణంలో ఎక్కడ చూసినా శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు, పశు వైద్యానికి ఉపయోగించే గ్రిల్స్ ఆవరణం మొత్తం మట్టి దిబ్బలు చెత్త సదారంతో నిండి పశువైద్యశా పర్యవేక్షణ లోపమని చెప్పవచ్చు.

## నిర్ణీత సమయంలో వైద్యం చేస్తాం

రోగాల బారిన పడిన గొర్రెలు పొట్టేలు కుక్కలను ప్రజలు పశు వైద్యశాలకు తీసుకు వచ్చి వైద్యం చేయిస్తుంటారు. అయితే జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న పశువైద్యశాలకు ఎనుములు ఆవులు ఎద్దులు ఇవేవీ రైతులు ఆసుపత్రులకు తీసుకురావడం లేదన్నారు. కేవలం గొర్రెలు మేకలు పొట్టేలు కుక్కలు మూగజీవాలు మాత్రమే వస్తాయని వచ్చిన వాటిని నిర్ణీత సమయంలో వైద్యం చేస్తామని అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ సురేష్ తెలిపారు. 2018లో రిక్రూట్మెంట్ జరిగిందని అయితే ఒకరు డిప్టేషన్ ఉన్నారని, ఒక అటెండర్ పోస్ట్ ఖాళీ ఉందని తెలియజేశారు.






# మహిళా టీచర్ కిడ్నాప్ కేసు ఛేదింపు

## కిడ్నాపర్ల ముఠా అరెస్టు -బొలేరో, టూవీలర్ కత్తి స్వాధీనం



**అనంతపురం,కళ్యాణదుర్గం జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ):** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో కిడ్నాప్ ముఠాను అరెస్టు చేసినట్లు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, సబ్ డివిజన్ పోలీసులు కిడ్నాప్ కేసు ఛేదింపు వివరాలను తన కార్యాలయంలో వెల్లడించారు అరెస్టయిన నిందితుల వివరాలు :బెళుగుప్ప మండలం. తగ్గుపర్తి గ్రామం, మనిగే ఆనంద్ ,ఆనందకుమార్ ( 61 ),బెళుగుప్ప మండలం.,తగ్గుపర్తి గ్రామం,మనిగే శామలమ్మ, ( 55 ), బెళుగుప్ప మండలం ,తగ్గుపర్తి గ్రామం,మనిగే విశాఖ ఇషాఖ (22 ),బెళుగుప్ప మండలం,తగ్గుపర్తి గ్రామం, మీనుగ ఎల్లప్ప, (35) ,బెళుగుప్ప మండలం.,తగ్గుపర్తి గ్రామం.,మీనుగ మహాలక్ష్మి (30 ),కుడేరు మండలం,
కొర్రకోడు గ్రామం, పొదుగు అంకాలప్ప,(35),కనేకల్ మండలం.,కలేకుర్తి గ్రామం,మహేష్ (29),కనేకల్ మండలం.,కళేకుర్తి గ్రామం, ఎమ్ .వన్నూరుస్వామి,ఎస్సి కాలనీ (35),కనేకల్ మండలం.,కళేకుర్తి గ్రామం,
కెంచప్ప గారి రమేష్ (38),కనేకల్ మండలం.,కళేకుర్తి గ్రామం,తుమ్మిగనూరు మహేంద్ర( 34) అరెస్ట్ అయ్యారు.
అనంతరం కనేకల్ మండలం,కళేకుర్తి గ్రామం, హెచ్. బాబు ఎస్సీ కాలనీ చెందిన నిందితుడు పరారీలో ఉన్నాడు.

**మహిళా టీచర్ కిడ్నాప్ .. కేసు నమోదు**

కంబదూరు మండలం కురాకులపల్లి ఎం.పి.పి పాఠశాలలో టీచర్ గా మారుతమ్మ పని చేస్తోంది. ఈనెల 12 వ తేదీన స్కూలు ముగిశాక తన భర్త ఎగ్గిడి ఎర్రిస్వామితో కలిసి బైకుపై తగ్గుపర్తి గ్రామానికి బయలుదేరారు. అప్పటికే పథకం ప్రకారం బొలేరో, టూవీలర్లపై సిద్ధంగా ఉన్న మారుతమ్మ తండ్రి ఆనంద్ మరియు 9 మంది బొలెరో మరియు మోటార్ సైకిల్ లతో వారిని అడ్డగించి మార్గమద్యలో కిడ్నాప్ చేసుకెళ్లారు. ఈమేరకు మారుతమ్మ భర్త ఎర్రిస్వామి ఫిర్యాదు మేరకు కంబదూరు పోలీస్ స్టేషన్ లో కేసు సి ఆర్. ఎన్ ఓ .49/2025 యూ/ఎస్ 126(2), 127 (2), 118 (1), 140 (1), 308 (5), 137 ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎం ఎస్ ఏసీటి.నమోదు చేశారు.

**కూతురుకి పెళ్లి చేస్తే ఆధారం లేకుండా పోతుందని**

మారుతమ్మకు టీచర్ ఉద్యోగం వచ్చి 9 సంవత్సరాలయినా పెళ్లి చేయలేదు. ఆమెకు పెళ్లి చేస్తే తమకు జీవనాధారాం లేకుండా పోతుందని తల్లిదండ్రులు , మిగితా కుటుంబ సభ్యులు భావించి పెళ్లి చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ఇదిలా ఉండగా తగ్గుపర్తి గ్రామానికి చెందిన ఎగ్గిడి ఎర్రిస్వామి, మారుతమ్మల మధ్య గత 20 సం,,లు నుండి ప్రేమ వ్యవహారం నడుస్తోంది. అతనికి పెళ్లయి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయినప్పటికీ కూడా తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా మారుతమ్మ ఎగ్గిడి ఎర్రిస్వామిని 20 రోజుల క్రితము ప్రేమ వివాహము చేసుకుంది. ఈ వివాహం వల్ల ఇటు తండ్రి అటు చెల్లెలు కుటుంబాల పోషణకు ఆర్థిక ఆధారము పోయింది. ఇది భరించలేని తల్లిదండ్రులు, తమ్ముడు, మరిది, చెల్లెలు ఇంకా 5 మంది బంధువులతో కలసి పథకం ప్రకారం మారుతమ్మ ను కిడ్నాప్ చేసి ఆస్తులు రాయించుకొని వినకుంటే చంపాలని నిర్ణయించుకున్నారు. ఈ పథకంలో బాగంగా తేది 12.06.2025 సాయంత్రం 04.30 గంటలకు తన భర్త ఎర్రిస్వామి తో పాటు స్కూల్ నుంచి మోటార్ సైకిల్ లో వస్తు ఉండగా కిడ్నాప్ చేసి బెంగళూరుకు ఎత్తుకెళ్లారు. అక్కడ వారి బందువు అయిన బాబు ఇంటిలో బంధించి చిత్రహింసలకు గురిచేసి తన పేరు పైన ఉన్న ఆస్తి, బంగారు ఇవ్వాలని మరిది అయిన యల్లప్పను పెళ్ళిచేసుకోవాలని లేకుంటే చంపేస్తామని మారుతమ్మను బెదిరించారు. ఎలాగైనా చంపేస్తారని భయపడి కుటుంబ సభ్యులు చెప్పినట్లే చేస్తానని చెప్పగా నిన్నటి తెల్లవారుజామున బెంగళూరు నుంచి సదరు బొలెరో లో మారుతమ్మను వెంటబెట్టుకుని నిందితులు కళ్యాణదుర్గం బయలుదేరారు.

**అరెస్టు ఇలా**

కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి నీలకంటేశ్వర, కళ్యాణదుర్గం పట్టణ సి ఐ యువరాజు , రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కంబదూరు
ఎస్ ఐ ప్రవీణ్ , బొమ్మనహల్ ఎస్ ఐ నబిరసూల్, కనేకల్ ఎస్ ఐ నాగమధుల ఆధ్వర్యంలో సిబ్బంది బృందాలుగా వెళ్లి పక్కా రాబడిన సమాచారంతో 15.06.2025 తేదీన కిడ్నాప్ ముఠాను అరెస్టు చేసి మారుతమ్మకు ఆ ముఠా చెర నుండీ విముక్తి కల్పించి ఆసుపత్రికి తరలించారు.

ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి కేసు రిజిస్టర్ అయిన 3 రోజుల్లోనే నిందితులను అరెస్ట్ చేసిన కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.నీలకంటేశ్వర, కళ్యాణదుర్గం పట్టణ సి ఐ యువరాజు , రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కంబదూరు ఎస్ ఐ ప్రవీణ్ , బొమ్మనహల్ ఎస్ ఐ నబిరసూల్, కనేకల్ ఎస్ ఐ నాగమదు, సిబ్బంది రాజేష్ ,ఖాజా, మంజునాథ, నాగార్జున, మోహన్ కృష్ణ, రాజ్యలక్ష్మి మరియు ఎస్ బి సిబ్బంది అంజినేయులు, మోహన్ లను జిల్లా ఎస్పీ జగదీష్ ఐ పి ఎస్ అభినందించారు.

# భూవివాదాలను విచారణ చేపట్టి న్యాయం చేయండి

**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ పి ఎస్**




**అనంతపురం జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్. ) :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 97 పిటీషన్లు ను స్వీకరించారు. ఫిర్యాదుల సమస్యల మేరకు అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ మాట్లాడారు.ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

# పన్నుల వసూలు మరింత పెంచాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ ఏ ఎస్**





**అనంతపురం ప్రతినిధి ,జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :**జిల్లాలో పన్నుల వసూలు మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వాణిజ్య పనుల శాఖ , ఇతర శాఖల అధికారులతో జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమర్షియల్ శాఖ నుంచి ఎస్.జిఎస్టీ, సి.జిఎస్టీ, ఐ.జిఎస్టీ లాంటి మూడు రకాల పన్నులు వసూలు చేయడం జరుగుతుందని, పన్నుల వసూలు లక్ష్యం చేరుకునేందుకు ఆయా శాఖల వారిగా కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వాటిని అమలు చేయాలంటే నిధులు అవసరమవుతాయని, ఇందుకోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో పన్నుల వసూలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 32 వేల మంది వరకు టాక్స్ పేయర్స్ ఉండగా, ఎవరైతే పనులు చెల్లించాల్సి ఉందో వారితో ముక్కు పిండి పన్నులను వసూలు చేయాలన్నారు. ప్రొఫెషనల్ టాక్స్ 50 శాతం ఇంకా రావాల్సి ఉందని, ఇందుకు సంబంధించి ఐఎంఏ, లా అసోసియేషన్, తదితర సంస్థల వారికి లేఖ రాయాలన్నారు. కమర్షియల్ టాక్స్ అధికారులు ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేయాలని, అందులో ఆయా శాఖల అధికారులను చేర్చాలన్నారు. పన్నుల వసూలుకు సంబంధించి నెలవారీగా నివేదిక అందజేయాలన్నారు. టీడీఎస్ గురించి జిల్లా అధికారులకు ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పన్నుల వసూలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ శేషాద్రి, హౌసింగ్ పీడీ శైలజ, మైన్స్ ఏజి ఆదినారాయణ, పిఆర్ జహీర్ అస్లాం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్, సిటీవో కృష్ణారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
మంగళవారం 17 జూన్ 2025

# పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని,
# వానాల గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల ముఖ్య లక్ష్యం**

**అనుమానిత ప్రాంతాలలో, రౌడీ షీటర్ల, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా (సోదాలు) దాడులు**

**25 మద్యం క్వార్టర్ బాటిళ్లు, 09 మోటార్ సైకిళ్ళు స్వాధీనం:- ఎం.సురేష్ కుమార్ రెడ్డి(ఆత్మకూరు రూరల్ సిఐ), కె.సురేష్ బాబు (పాములపాడు ఎస్ఐ)**

**పాములపాడు జూన్ 16 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లా ఎస్పీ-అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్. రామంజినాయక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు సబ్-ఇన్స్పెక్టర్- కె.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి పాములపాడు మండలంలోని, వానాల గ్రామంలో నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కె.సురేష్ బాబు లు మాట్లాడుతూ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని, అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ



కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లు తరచూ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి, అక్రమ మద్యం 25 క్వార్టర్ బాటిళ్లను, మరియు సరైన ధ్రువపత్రాలు లేని 09 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాటి జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుళ్ల ఏ.ఖాజా, జె.యాగంటి, శివ కుమార్, టావేశ్వరుడు, రసూల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం
## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**కర్నూలు ప్రతినిధి జూన్ 15(రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం కర్నూలు 34వ వార్డు 86.87.88 సచివాలయల ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వార్డు నాయకులు సి.రాముడు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సి.గురు శేఖర్ జిల్లా నాయకులు వెంకట్రాముడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు భూమిని పేదలందరికీ ఇస్తామని చెప్పిన హామీ హామీగానే మిగిలిపోయిందని వారు విమర్శించారు. ప్రజలు సొంత ఇళ్ళులు లేక ఇప్పటికి వేలకు వేలు బాడుగలు కడుతూ వేరే ఇళ్లలో బతుకుతున్నారని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల భారాలతో పాటు ఇది ఒక పెద్ద భారంగా ప్రజలపై ఉందని వారు తెలిపారు. పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు చౌకగా భూములను కట్టబెట్టడానికి సిద్ధపడిన ప్రభుత్వం పేదలకు ఇవ్వడానికి ఆలస్యం చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల హామీ ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇళ్ళు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాల నిర్వహించి ప్రభుత్వ భూములలో పేదలందరికీ కొట్టాలు వేయిస్తామని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం నాయకులు సచివాలయం అడ్మిన్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాముడు. మద్దిలేటి వీరేష్ రమేష్ వీరేష్. శ్రీనివాసులు శేఖర్. మధు. రాఘవేంద్ర. కిషోర్. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నన్నూరు శాఖ డిమాండ్

**ఓర్వకల్లు మండలం 16 రిపబ్లిక్ న్యూస్**
ఈరోజు నన్నూరు గ్రామంలోని 11 12 వార్డులలో త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు సచివాలయం లో బిల్లు కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నన్నూరు శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ షాజహాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్నూరు



గ్రామంలో 11 12 వార్డులలో తాగడానికి నీళ్లు లేక స్థానికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని పనులు వదులుకొని పొలాలలో ఉండే బోర్ల వద్ద మంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు గత రెండు నెలలుగా నన్నూరు గ్రామంలోని మంచినీళ్ల లేక ప్రజలు అల్లాడుతుంటే అధికారులు ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టనట్టు వివరిస్తున్నారని విమర్శించారు గతంలో సచివాలయం అధికారులకు విన్నపించిన ఏమాత్రం స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు ఒక్కరోజు మంచినీళ్లు విడిస్తే మళ్లీ వారం వరకు నీళ్లు విడిచి పరిస్థితి లేదని అన్నారు ఇప్పటికైనా తక్షణమే నీటి సమస్య ఉన్న ప్రతి వార్డులో పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేయబడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ఆకుల మధు వలి స్వాములు తదితరులు పాల్గొన్నారు

## ఓర్వకల్లు తల్లికి వందనం లబ్ధిదారుల కళ్ళల్లో వెలుగు

**ఓర్వకల్లు మండలం 16 రిపబ్లిక్ న్యూస్**
తల్లికి వందనం పథకం కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూసి తాము ఎంతో గర్వపడుతున్నారని టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ అన్నారు ఓర్వకల్లు మండలం హుసేనాపురం లో ఈరోజు సోమవారం ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద లబ్ధి



పొందిన లబ్ధిదారుల ఇళ్లకు తాము స్వయంగా వెళ్లి తెలుసుకోవడం జరిగిందన్నారు గత వైసిపి ప్రభుత్వం లో అమలు చేసిన అమ్మ ఒడి పథకం నీరు కారిపోవడం జరిగిందన్నారు

## అనమతులులేని ఆధార్ సేవ కేంద్రలపై చర్యలుతీసుకోవాలి

**%పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జేసీ నవ్య కు వినతి**

**ఎమ్మిగనూరు:- ప్రతినిధి జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్ )**
ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి గాంధీ సర్కిల్, ఏద్దుల మార్కెట్ ఆధర్ సేవ కేంద్రాలు స్కూల్ డిపార్ట్మెంట్ పేర్లతో ఇష్టనుసారంగా డబ్బులు దండుకుంటున్న ఆధార్ కేంద్ర నిర్వాహకులపై చర్యలుతీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం(పి.డి.యస్.యు)



జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో జేసీ నవ్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వానికి విరుద్ధంగా వ్యక్తిగత సెంటర్లో ఏర్పాటు చేసుకొని పర్మిషన్లు లేకుండా వేరే వాళ్ళ లాగిన్లతో పేరు చేంజ్ కి,అడ్రస్ చేంజ్ కి డేట్ అఫ్ బర్త్ చేంజ్ కి 100రూ" నుండి 500 రూ" రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఎంఆర్ఓ కు ఫిర్యాదు చేసిన కూడా చూసించుడనట్లు ఉండడం దారుణం అన్నారు. అలాగే విద్యార్థులు, ప్రజల అవసరలా ఆసరాచేసుకొని వారికీ ఇష్టనుసారంగా డబ్బులు వసూలుచేస్తున్న ఆధార్ కేంద్ర నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలనీ వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమం లో నాయకులు ధనుష్, అమిర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం రాఘవేంద్ర స్వామి
## దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహల్లాద జోషి..

**కేంద్రమంత్రిని కలిసిన .జిల్లా ఎస్పీ.**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 16)**
మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి విచ్చేశారు. ఈ సంధర్భంగా సోమవారం కేంద్రమంత్రి ని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఐఏయస్ ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు , మంత్రాలయం సిఐ రామాంజులు ఉన్నారు.



## సమస్యలపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 16)**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. హైదరాబాద్ లోని ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో నా కుమారుడు జహీర్ భాషా కు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షల 50 వేలు తీసుకొని కర్నూలుకు చెందిన శీలం ధరణి మోసం చేసిందని న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపుకు చెందిన ఆశాజహ ఫిర్యాదు చేశారు. నేను డిగ్రీ చదివాను. మాధవరం గ్రామంలోని స్టీల్ ఫ్యాక్టరీ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని కోసిగి గ్రామానికి చెందిన పరుశురాముడు



ఫిర్యాదు చేశారు. రూ. 2 లక్షల విలువ గల వరి బస్తాలను తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కర్నూలు బుధవార పేట కు చెందిన కృష్ణస్వామి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు, వాసవినగర్ కు చెందిన వెంకటలక్ష్మీ ఫిర్యాదు చేశారు. జోహారాపురం ఇందిరమ్మ ఇళ్ళల్లో నా ప్లాట్ ను ఆక్రమించుకోవడానికి కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని కర్నూలుకు చెందిన రంగారెడ్డి ఫిర్యాదు చేశారు. రూ. 86 లక్షలు తీసుకొని కూరగాయల మార్కెట్ యార్డు యుకె రాఘవేంద్ర డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అడిగితే దాడి చేస్తున్నారని ఎమ్మిగనూరు కు చెందిన ఈరప్ప ఫిర్యాదు చేశారు. నేను కోనుగోలు చేసిన 3 సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించుకోకుండా బంకు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న ధరణి పోగుల లవ కుమార్ పై చర్యలు తీసుకోవాలని మునగాల గ్రామానికి చెందిన ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నన్ను రాజీనామా చేసి వెళ్లిపోవాలని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చిప్పగిరి మండలం, కుందనగుర్తి గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

## మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి సవాల్ ను స్వీకరిస్తాం

**వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి**

**మంత్రాలయం జూన్17(రిపబ్లిక్ న్యూస్):-**
మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యన్ రాఘవేంద్ర రెడ్డి మా కుటుంబ సభ్యులు వెన్నుపోటు రాజకీయాలు చేశారని పేర్కోనడం హాస్యాస్పదమని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రాలయం మండలం రాంపురంలోని భీమా నిలయం నందు నియోజకవర్గ నాయకులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవేంద్ర రెడ్డి వెన్నుపోటు రాజకీయాలు, అభివృద్ధి పనులపై చేసిన సవాలును స్వీకరిస్తామని,మీరు ఎక్కడ కావాలంటే అక్కడ చర్చలకు సిద్ధమని ప్రతి సవాలు విసిరారు. నియోజకవర్గ అభివృద్ధికి సాదారణ నిధులే తప్ప తమ కూటమి ప్రభుత్వంను ఒప్పించి,ప్రత్యేక నిధులు తెచ్చింది ఏమి లేదని బడాయి



మాటలు అపి,అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక వెన్నుపోటు రాజకీయాలకు పెట్టింది పేరు మీ కుటుంబానికే చెందిందని, 2009లో తేదేపా నుండి ప్రజారాజ్యం,వెంటనే ప్రజారాజ్యంను వీడి వైఎస్సార్ సమక్షంలో కాంగ్రెస్ లోకి,మళ్లీ కాంగ్రెస్ నుంచి తెదేపా,2014 ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ చేరి అధికారం అనుభవించి,తీరా 2024లో శ్రీరంగ నీతులు చెప్పే రాఘవేంద్ర రెడ్డి వైకాపాను వీడి తెదేపాలో చేరడంతో వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసని,అందుకే కూటమి ప్రభుత్వం సునామీలో ప్రజలు నిన్ను తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. మీ ఇంటికి గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయిలో గుర్తింపు తెచ్చింది ఒక్క రాంపురం రెడ్డి సోదరులే అని,నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు,దేవుని ఆశీస్సులతో పదిసార్లు ఎమ్మెల్యేగా రాంపురం రెడ్డి సోదరులే గెలుస్తారని అయన ధీమా వ్యక్తం చేశారు. వంద ఎకరాల భూములను మురళీ మోహన్ రెడ్డి కబ్జా చేశారన్న వ్యవహారంపై న్యాయ, రెవెన్యూ విచారణలో మాది తప్పిదం అని తేలితే మురళీ రెడ్డి పేరు మీద ఉన్న ఎకరం భూమి తిరిగి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి,బీమా రెడ్డి,రాజశేఖర రెడ్డి, రాంమోహన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రఘురాం,గజేంద్ర రెడ్డి,శివరాం రెడ్డి,బెట్టనగౌడ్,నాగరాజు, మహంతేష్ స్వామి,దొడ్డి నర్సన్న,నరసింహులు గౌడ్, ప్రహ్లాద చార్,అమరేష్,బుజ్జి స్వామి,ఎకాంబ రెడ్డి,మాబుసాబ్ మిగిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలో దర్శకుడిగా
# కోసిగి యువకుడు

**మంత్రాలయం జూన్17(రిపబ్లిక్ న్యూస్):-**
కన్నడ ఫిల్మ్ ఇండ్రస్టిస్ కలే కళ్ళప్ప శృతి సినిమాస్ నిర్మాణ సంస్థలో మొదటి సినిమా హీరోగా కళ్ళప్ప ఈ చలన చిత్రం కర్నూలు జిల్లా కోసిగి మండలం కోసిగి గ్రామానికి చెందిన పోస్ట్ మ్యాన్ పరశు రాముడు కుమారుడు రాజేష్ దర్శకత్వం వహిస్తున్నాడు. సినీ ఇండస్ట్రీ లో దర్శకత్వం వహించాలని కళ నెరవేరింది అని అటు కొరియోగ్రాఫర్గా 4 సినిమాలకు ఇటు దర్శకుడిగాను చేస్తునన్నాడు. ఈ చిత్రం తో పాటు మరో మూడు సినిమాలు దర్శకుడుగా



అవకాశం వచ్చింది అని తెలిపారు. నన్ను సినిమా రంగానికి ప్రోత్సహిస్తున్న తన తండ్రి పరశు రాముడుకి అలానే స్నేహితులకు, కోసిగి ప్రజలకు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపాడు. ఈ చిత్రం పూర్తి చేసి మంచి హిట్ తో మన కోసిగి మండలానికి కళామతల్లి గుర్తింపు తీసుకొస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు మరికొన్ని సినిమా విశేషాలు త్వరలో మా కలే కళ్ళప్ప శృతి సినిమాస్ టీంతో త్వరలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేస్తామని అన్నారు



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888





# "వైయస్ జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం" పుస్తకావిష్కరణ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 16 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై "వైయస్ జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం" వైయస్ఆర్సీపీ పుస్తకం నందిగామ నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పట్టణ, నాలుగు మండలాల కన్వీనర్లు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# మంచి ఆరోగ్యానికి యోగ ఒక మెడిసిన్

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 16, ( రిపబ్లిక్ న్యూస్)**



యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం స్థానిక జి ఆర్ టి గ్రాండ్ హోటల్ లో ఆయుష్ శాఖ, జి ఆర్ టి గ్రాండ్ హోటల్ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ పరిధిలోని జిల్లా అధికారులకు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా తరగతులను ప్రారంభించారు. హాజరైన శిక్షణార్థులకు జిల్లా రెవెన్యూ అధికారి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ యోగాంధ్ర 2025 కార్యక్రమం జూన్ 21 వ తేదీన ఉన్నందున మే 21 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఈ నెల రోజులైనా యోగాభ్యాసాన్ని నిత్యం కొనసాగించడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందాలని కొరారు. అనంతరం యోగాచార్య చిట్టిబాబు ఆహూతులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ ప్రక్రియల శిక్షణ నిర్వహించి, వాటి సాధన వల్ల కలిగే ఆరోగ్యం ప్రయోజనాలను వివరించారు. అలాగే బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు ధ్యానం, రాజయోగం అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డా . మహ్మద్ షాహిద్ అలీ. , జి ఆర్ టి గ్రాండ్ హోటల్ జి ఎం శివ కృష్ణ, సేల్స్ మేనేజర్ అనిత ,జిల్లా అధికారులు, యోగ గురువులు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యోగ ప్రదర్శన చేసిన సాత్విక అందరిని మన్ననలు పొందారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 16,( రిపబ్లిక్ న్యూస్ )**

కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పెద్దిరాజు డీపీవో పీ.రవికుమార్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 681 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..మాట్లాడుతూ

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ ఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను **Meekosam.ap.gov.in** (మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# రామసముద్రం మండల సర్వేయర్ గా నరేంద్రబాబు

**రామసముద్రం(రిపబ్లిక్ న్యూస్)జూన్ 16**



సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ గా నరేంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న నాగరాజు సాధారణ బదిలీల్లో భాగంగా తంబళ్లపల్లికి బదిలీపై వెళ్లారు. అక్కడ పనిచేసిన నరేంద్రబాబు ఇక్కడికి వచ్చారు. మండలంలో భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని వెల్లడించారు.

## ఏరియా హాస్పిటల్ నందు పేషెంట్లకు పౌష్టికాహార
# ప్రోటిన్ పిండి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన హాస్పటల్ చైర్మన్ వేపురి నాగేశ్వరావు.









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 16 (రిపబ్లిక్ న్యూస్)** ప్రతి నెల నందిగామ ఏరియా హాస్పిటల్ నందు మందులు తీసుకుంటారు. పౌష్టికాహార లోపంతో ఉన్నవారిని గమనించి వారికి చిల్లకళ్ళు శ్రేయాస్ వారి సహకారంతో పేషెంట్స్ కు ప్రతినెల పెషంట్స్ కు పౌష్టికాహారాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు శ్రేయాస్ ప్రతినిధులు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు హాస్పిటల్ సూపరింటెండెంట్ K V S సత్యనారాయణ డాక్టర్.జయప్రకాష్ రెడ్డి ICTC కౌన్సిలర్ కె.సుమన్ హెడ్ నర్స్ నిర్మాల హాస్పిటల్ సిబ్బంది పాల్గొని 50 మంది పేషంట్స్ కు పౌష్టికాహార ప్యాకెట్స్ ను అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

# కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైఎస్ చైర్మన్ పదవులను దక్కించుకున్న టీడీపీ

**ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ప్రతినిధి, జూన్ 16 (రిపబ్లిక్ న్యూస్)**



పరిస్థితులు దగ్గర వుండి పర్యవేక్షించిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్హై కోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో వచ్చిన తీర్పు ఫలితంభారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్ తెరసిన అధికారులుచైర్మన్ గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మెన్లు గా కరిమికొండ శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాస్ ఎన్నిక2021 నవంబర్ 17న జరిగిన మున్సిపల్ ఎన్నిక 29 వార్డులకు 14 టీడీపీ,14వైసీపీ,1 ఇండిపెండెంట్ గెలుపు ఇండిపెండెంట్ అభ్యర్థి టీడీపీ కి మద్దతు ఇవ్వడంతో 15 కు చేరిన టీడీపీ సీట్లు.14 మంది వైసీపీ కౌన్సిలర్లకు 8మంది మాత్రమే హాజరుటిడిపి ఎన్నికను అభ్యంతరం తెలుపున్న వైసిపి కౌన్సిలర్లు.కోర్టు ఆదేశాల మేరకే చదివాను. అభ్యంతరాలు ఉంటే కోర్టులో తేల్చుకోండి తేల్చి చెప్పిన ప్రిసైడింగ్ అధికారి చైతన్య.

# నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 16 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలం కొండూరు గ్రామం నందు సోమవారం నాడు సీయోను ప్రార్థన మందిరం నందు కూటమి నేతలతో కలిసి బెల్లంకొండ మరియదాసు కుమారుడి వివాహ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు నూతన వధూవరులను వారి కుటుంబ సభ్యులతో కలసి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**నూతన వధూవరులనుఆశీర్వదించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**

పల్లగిరి గ్రామం నందు సోమవారం నాడు కూటమి నేతలతో కలిసి కుక్కల చిన్న స్వామి కుమారుడి వివాహ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు నూతన వధూవరులను వారి కుటుంబ సభ్యులతో కలసి అక్షింతలు వేసి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టర్ ను కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ బృందం

**-జర్నలిస్టుల పిల్లలకు 50శాతం అమలయ్యే విధంగా చూడాలి**

**-కలెక్టర్ ను కోరిన ప్రతినిధులు**





**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 16,( రిపబ్లిక్ న్యూస్)**ఇటీవల కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి జర్నలిస్టుల పిల్లల చదువులకే 50శాతం రాయితీ గల సర్క్యులర్ ను జిల్లావ్యాప్తంగా అమలు చేయాలని జారీ చేశారు. అయితే దీనిపై కొన్ని ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు నిరాకరించడంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్ ) సోమవారం కలెక్టర్ షాన్మోహన్ సగిలి ని కలిసి వాస్తవ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించారు. కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతడ నవీన్ రాజ్, ప్రధాన కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గునిపే శోభన్ బాబు లు మాట్లాడుతూ ఇటీవల కలెక్టర్ షాన్మోహన్ విడుదల చేసిన జర్నలిస్ట్ పిల్లల చదువుల రాయితీకై 50 శాతం అమలు చేయాలని సర్క్యులర్ ను జారీ చేశారని కానీ వాస్తవ పరిస్థితులకు కొన్ని పాఠశాలలో 50 శాతం అమలు చేస్తున్నప్పటికీ కొన్ని పాఠశాలలు మాత్రం నిరాకరిస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు 50శాతం రాయితీ కలిగే విధంగా కలెక్టర్ కృషి చేయాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లా వ్యాప్తంగా అమలయ్యే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘన వ్యర్థాల నుండి సంపద సృష్టించాలి

## -డిప్యూటి ఎంపిడిఓ గఫూర్

**రామసముద్రం(రిపబ్లిక్ న్యూస్) జూన్ 16** పారిశుద్ధ్యం నిర్వహణ అనేది గ్రామ పంచాయతీ ప్రాథమిక బాధ్యత. పారిశుద్ధ్యనిర్వహణ ద్వారా సంపద సృష్టించడం అనేది గ్రామ పంచాయతీల చరిత్ర లో నూతన అధ్యయనంగా చెప్పవచ్చు. చెత్త నుంచి సంపద తయారీ ని ప్రతి గ్రామంలో అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ అన్నారు. మండల కేంద్రం లోని ముళభాగల్ రోడ్డు లో ఎస్ డబ్ల్యూ పీ సీ షెడ్ ను పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ త్వరగా నిర్మాణాలు అర్థంతరంగా ఆగిపోయినవి, మరమ్మతుల చేయవలసినవి, అసలు నిర్మాణాలే ప్రారంభం కానివి తేల్చి పాడైన షెడ్ల ను మర్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే ప్రతి రోజు తడి, పొడిచెత్త వేరు చేసి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గఫూర్, మునిస్వామి నాయక్ కార్మికులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ నూతన కమిషనర్ జి.లోవరాజు మర్యాదపూర్వకంగా ఎం ఎల్ ఏ సౌమ్యను కలిశారు.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 16 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణం కాకాని నగర్ నందు సోమవారం నాడు నందిగామ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా విచ్చేసిన జి.లోవరాజు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కార్యక్రమంలో నందిగామ మున్సిపాలిటీ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిస్ లో రాణించిన కోసిగి ఆణిముత్యం

**మంత్రాలయం జూన్ 17(రిపబ్లిక్ న్యూస్):-**ఎంబిబిస్ పరీక్ష ఫలితాలో కోసిగి కి చెందిన యువకుడు అల్ ఇండియా 30ర్యాంక్ సాధించాడు. వివరాలోకి వెళ్ళితే కోసిగి మండలం కోసిగి గ్రామానికి చెందిన గద్దం రాఘవేంద్ర, రాజేశ్వరి దంపతుల కుమారుడు గద్దం సాయి చరణ్ ఎంబిబిస్ పరీక్ష ఫలితలలో 720 కు 562 గాను మార్కులు వచ్చాయి. అయితే ఆల్ ఇండియా ర్యాంక్ 7539 ప్రకారం ఆంధ్రప్రదేశ్ (ఏపీ)ర్యాంక్ 30 ర్యాంకు రావడం జరిగింది. అయితే గద్దం రాఘవేంద్ర, రాజేశ్వరి కోసిగిలోని బట్టలు వస్త్రాలు అమ్ముతారు.అయితే తమ కుమారుడుకి ఏపీ 30ర్యాంకు రావడంతో సాయి చరణ్ కుటుంబ సభ్యులు ఆనంద పడ్డారు.కోసిగిలోని చేనేత పద్మశాలి బిసిబి కోసిగి పద్మశాలి మాజీ అధ్యక్షులు గద్దం శ్రీనివాసులు మనవడు సాయి చరణ్ మండల ప్రజలు మరియు పద్మశాలి కుల బాంధవులు అభినందనలు తెలియజేసారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 63ఫిర్యాదులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 63 ఫిర్యాదులు ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సోమవారం సూచించారు. ఐ సి సి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా లో కేసుల ఛేదనలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తాం : ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్**

జాతీయ మెగా లోక్ అదాలత్ తో భారీగా కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారంలో సంగారెడ్డి జిల్లాకు 5వ స్థానం దక్కినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. 206 సైబర్ కేసులు పరిష్కరించి బాధితులకు రూ.1.43 కోట్లు రింఫడ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇందుకు కృషి చేసిన సైబర్ క్రైమ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కేసుల ఛేదనలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తామన్నారు.

## హైదరాబాద్ లోని కేటీఆర్ నివాసంలో ఈ ఫార్ములా రేస్ విచారణ ముందు

# కేటీఆర్ కు మద్దతుగా నారాయణ ఖేడ్ బిఆర్ఎస్ నాయకులు

**కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న లియువ నాయకులు కేటీఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు**

**సీఎం రేవంత్ రెడ్డి.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ పార్టీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆపరు.**

**మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్**
తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు సీఎం రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారు అనడానికి కేటీఆర్ కు ఇచ్చిన నోటీసులే నిదర్శనం అని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు . సోమవారం హైదరాబాద్ లోని కేటీఆర్ నివాసంలో ఈ ఫార్ములా రేస్ విచారణ హాజరయ్యే ముందు కేటీఆర్ గారు కలిసి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న యువ నాయకులు కేటీఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలన లో డైవర్షన్ పాలిటిక్స్ ను అమలు చేస్తూ బీ ఆర్ ఎస్ ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి. ఫార్ములా ఈ రేసింగ్ తో తెలంగాణ ప్రతిష్ట పెరిగింది. పెట్టుబడులు కూడా వచ్చాయి.తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కేటీఆర్ పై మీ నోటిసుల ప్రతాపం ?బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్ గారి కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్ ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్ కి తీసుకొని వచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్ ను హైదరాబాద్ లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపింది. అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డి నీకు నోటీసులు ఇవ్వాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే గారితో పాటు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



## తాండూరు వీరశైవ సమాజం కు సేవా రత్న బిరుదు

### అవార్డును అందజేసిన కాశి పీఠాధిపతులు

**బిరుదు, ప్రశంస పత్రాలను అందుకున్న సమాజ అధ్యక్షులు ఆర్. బస్వరాజ్**

**వికారాబాద్ జిల్లా జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్)**



తాండూరు వీరశైవ సమాజం కు కాశిపీఠం సేవా రత్న అవార్డును అందించింది. శ్రీ ఆది జగద్గురు పంచమాచార్య యుగ మహోత్సవము మరియు శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని కాశీ పీఠం ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గురులచే కాశీ పీఠం తాండూరు వీరశైవ సమాజం కు సేవారత్న బిరుదును అందజేశారు. సమాజం అభ్యున్నతికి కృషికి సమాజం లోని నిరుపేదలకు చేస్తున్న కృషికి ఫలితంగా ఈ బిరుదును అందజేసినట్లుగా తెలిపారు ఈ బిరుదును నిర్వాహకులు తాండూరు సమాజం అధ్యక్షులు అర్. బస్వరాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సమాజం కార్యదర్శి లింగదల్లి రవికుమార్,కార్యవర్గ సభ్యులు, యువదల్ సభ్యులు తదితరులు ఉన్నారు

## రైతు నేస్తం కార్యక్రమా ప్రారంభాన్ని వీక్షించిన రైతులు







**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 16( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన" రైతు నేస్తం" కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట వ్యవసాయ క్లస్టర్ రైతు వేదిక కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని క్లస్టర్ పరిధిలోని ఐదు గ్రామాల రైతులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారిణి కళ్యాణపు మౌనిక, పంచాయతీ కార్యదర్శి.గోమతి, ఏఎంసీ డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, నాయకులు కంది విష్ణు, గుర్రాల శ్రావణ్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్, రామయ్య, మహేందర్ రెడ్డి, సత్యారెడ్డి, రాజేందర్, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండల హాగిర్గ( బీ )గ్రామం ఆప్పుడు భీమ్ శెట్టి కుమారుడు సంగమేశ్వర్ వివాహ వేడుకలో పాల్గొని వారికి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు బాబు శెట్టి. బసప్ప.శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర కార్మిక %ు%గనుల శాఖామంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి గారు మరియు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడలు%ు% యువజన సర్వీసుల శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారి ఈరోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని వారి కార్యాలయంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .

### మాసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు గ్రామ కార్యదర్శి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం పరిధిలోని మాసాన్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి అతి పేదవాడికి ఇందిరమ్మ ఇండను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో మా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుంది వారు అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము ముందుకు పోతాం అన్నారు .ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చుచుకుంటం.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినవని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ బాబు, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనిల్ సెట్, రమేష్ , గోవిందు ,గ్రామ పెద్దలు ప్రజలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కూటమి పాలనపై వైఎస్ఆర్సిపి ఆరోపణలను ఖండించిన టిడిపి నాయకులు

- కూటమి హామీలు అమలుతో ప్రతిపక్షంలో పెరుగుతున్న ఆందోళన
- చెప్పినవి చెప్పిన హామీలను అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జూన్ 16**
రాష్ట్రం లో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి చేసిన ఆరోపణలను టిడిపి నాయకులతో కలసితెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్ ఖండించారు. సోమవారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ నందు టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హామీలు అమల్లోకి రావడం, ప్రజల్లో పాలన పై సంతృప్తి పెరగడం తో ప్రతిపక్షం లో ఆందోళనపెరిగి పోతొందన్నారు. ఎన్నికల వాగ్దానాలలో చెప్పినవి, చెప్పని హామీలను కూడ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్హులైన లబ్ధి దారులందరికి ఆర్థిక సాయం అందిస్తున్న ప్రభుత్వం కూటమి దేనన్నారు. తల్లి కి వందనం పథకంలో అర్హత ఉండి రానివారు ఉంటే జాబితా లో లోపాలను సరిచేసి సచివాలయం లో తిరిగి ఆన్లైన్ లో వివరాలు నమోదు చేస్తే జూలై 5 న వారికి ప్రభుత్వం పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలోనే మరిన్ని పథకాలు అమల్లోకి రానున్నాయని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు నాగూర్ వల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా సంక్షేమ అభివృద్ధి పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. సుదిళ్ళ సుధాకర్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అమల్లోకి రాగానే రాష్ట్ర ప్రజానీకం లో ఆనందం చూసి జీర్ణించుకోలేని ప్రతిపక్ష వైకాపా ఆరోపణలు చేయడం ప్రారంభించిందని నిప్పులు చెరిగారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్సిపి పాలనలో అన్ని వర్గాల ప్రజల హక్కులను హరించే విధంగా దుర్మార్గమైన పాలన సాగించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం తో పాటు సంక్షేమ పథకాలు అందుతున్నా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు రెడ్డి స్వామి, నరసింహులు, శైలజ, భారతి నాయుడు, చెంద్రాయుడు, చంద్ర శేఖర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

### హైదరాబాద్ సోమాజిగూడ లో మైనింగ్ కార్మిక ఉపాధి కల్పన శాఖ

## మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసిన బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, బాన్సువాడ జూన్ 17రిపబ్లిక్ న్యూస్**
హైదరాబాద్ సోమాజిగూడ లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటుదక్కి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మైనింగ్ శాఖ మంత్రివర్యులుగా నియామకమైన సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని కలిసి శాల్వ తో సన్మానం చేసి ఫోటో ఫ్రేమ్ ని జ్ఞాపి కగా ఇచ్చిన జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జి చెన్నయ్య, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి,బాన్స్ వాడ డివిజన్ అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు బోర్లం మాలమహానాడు అధ్యక్షులు డాక్టర్ బేగరి సాయిలు సంఘ సభ్యులు మన్నె సురేష్ బోర్లం మాలమహానాడు క్యాషియర్ పోతురాజు సాయిలు ఆధ్వర్యంలో కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు బాన్స్ వాడ అంబేద్కర్ సంగం నాయకులు నేను యే పిలుపు ఇచ్చిన నాకు నా పోరాటానికి మద్దతుగా బలంగా నిలిచారాని గుర్తుచేసుకొని ధన్యవాదములు తెలిపారు

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు

## పత్రాలను అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంశంకరంపేట్ మండల కేంద్ర పరిధిలోని బాయికడి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో ఈరోజు శంకరంపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చలానే ఉద్దేశం తో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు గత ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో శంకరంపేట్ మండల పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్లను నిర్మాణాలు చేపట్టాలని పూర్తి చేయాలని నిర్మాణ దశను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నీలం మధు ముదిరాజ్.

**ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని శాలువాలతో సత్కరించుకున్న ఇరువురు .**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17రిపబ్లిక్ న్యూస్**



నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా హైదరాబాద్ ఆరామ్ గార్ లోనీ మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధుని మంత్రి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకుని సాదరంగా ఆహ్వానించి ఇరువురు శాలువలతో సత్కరించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తూ మన వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేద్దామని చర్చించుకున్నారు.





# యోగా చేయండి

## శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందండి

### టెక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో 5200 మందిచే యోగాభ్యాసనాలు

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల ప్రతినిధి, జూన్ 16, రిపబ్లిక్ న్యూస్ :-**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలను ఆచరించి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5200 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించడం, ఏకాగ్రతను పెంచడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు ప్రధానమంత్రి వచ్చిన సందర్భంలో జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వయసు సహకరించకపోయిన ఆరోగ్యం కోసం తాను ప్రతిరోజు నడకతో పాటు స్కిప్పింగ్ చేసే అలవాటు వుండేదన్నారు. కడుపునిండా తిని యోగా చేస్తే ఏం ప్రయోజనం వుండదని, శ్రద్ధ ఆసక్తిని ఉంటేనే యోగా చేయగలుగుతామన్నారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవన శైలిలో యోగాను నిత్యం అలవరచుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు అన్ని గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 7.6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు అయ్యారని ఎందుకోసం ప్రతి గ్రామ, వార్డు అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం చేపట్టేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. యోగా చేయడం వల్ల కుటుంబాన్ని కార్యాలయాన్ని సమతుల్యం చేస్తూ ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా పనిచేసేందుకు ఉపకరిస్తుందన్నారు. ప్రస్తుతం చేసిన యోగ ప్రోటోకాల్ ప్రతినిత్యం ఆచరించాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ప్రభుత్వం నెలరోజుల పాటు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని... ఈ మేరకు ఉద్యోగులందరూ నిత్యము యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి సహకరించిన హెల్త్ ఆయుష్ శాఖలను, రామచంద్ర మిషన్ సభ్యులు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ అందరితో కలిసి యోగా చేయడం వల్ల మానసిక ఉత్తేజితంగా ఉందని.. ప్రతినిత్యం అలవరచుకుంటే శరీరారోగ్యం బాగుంటుందన్నారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 5 కోట్ల మందిచే యోగభ్యాసనాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలూం గుహలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా అహోబిలం, పచ్చర్లలో కూడా యోగ కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. యోగ అనేది మానవ జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో యోగ పట్ల ఆసక్తి ఉండి నమోదు చేసుకున్న 7.60 లక్షల మందికి 380 మాస్టర్ ట్రైనర్స్, 4900 ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.

అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించండి

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ఫీడ్ బ్యాక్ ను సేకరించండి

### నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, జూన్, 16, రిపబ్లిక్ న్యూస్:-**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అనంతరం పలు అంశాలపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూసర్వేకు సంబంధించి 292 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్నాయని సంబంధిత దరఖాస్తులను గ్రామాల వారీగా గ్రామ సర్వేయర్లకు పంపి వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని లాండెడ్ సర్వే ల్యాండ్ అండ్ సర్వే ఏడిని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి 1131 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్నాయని



త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్డీవోలు తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 20వేల పరిష్కరించిన ఫిర్యాదులపై ఫీడ్ బ్యాక్ ను సేకరించాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి ఆధార్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, మన మిత్రకు సంబంధించి ఇంకా 11వేల మందిని నమోదు చేయాలన్నారు. జియో ట్యాగింగ్ కు సంబంధించి ఇంకా 683 సర్వీసులు పెండింగ్ ఉన్నాయని, అదే విధంగా ఈ-కెవైసి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు

1) బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగ డ్రైనేజీ కాలువలు, సైడ్ కాలువలు లేనందున కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే మంచి నీటి సమస్య కూడ ఉందని....మా కాలనీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వీవర్స్ కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

2) రుద్రవరం మండలం బిరవోలు గ్రామ వాస్తవ్యుడు నరేష్ తన కూతురు ఆరవ తరగతి జ్యోతిరావు పులే స్కూల్ పాణ్యంలో చదువుతున్నదని తల్లికి వందనం డబ్బులు తల్లి చనిపోయినందున తండ్రి అయిన నా అకౌంట్లో వేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 172 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# "తల్లికి వందనం" కింద ఈనెల 25వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదుల స్వీకరణ

### ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకం అమలు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, జూన్ 16, రిపబ్లిక్ న్యూస్:-రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమ అనంతరం తల్లికి వందనం కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడిన వారి అభ్యంతరాలు/ఫిర్యాదులను ఈ నెల 25వ తేదీలోగా తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే కొంత మంది తల్లులకు అందుకు సంబంధించిన నగదు జమ కాలేదని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. సదరు దరఖాస్తులను రాష్ట్ర స్థాయిలో 26, 27 తేదీలలో పరిశీలించి అందుకు సంబంధించిన నగదు జూలై 5వ తేదిలోగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయని... స్పెషల్ అధికారులు సంబంధిత పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఉన్న మౌలిక సదుపాయాలను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఉన్న వసతులకు సంబంధించిన ఫోటోలను తీసి పంపాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీఓ, తాసిల్దార్లను ఆదేశించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, జూన్, 16, రిపబ్లిక్ న్యూస్:-**
వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం స్టాప్ డయేరియా పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని




సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల నీరు కలుషితం కాకుండా మున్సిపల్ కమీషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈఓఆర్డిలు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో ఎక్కడైతే చెత్త చెదారం ఎక్కువ ఉంటుందో వాటిని ఆశా, ఎఎన్ఎం వెక్టార్ యాప్ లో ఫోటో తీసి అప్లోడ్ చేయడం జరుగుతుందని, వాటిని పంచాయతీ సెక్రటరీ పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. అదే విధంగా వాటర్ అండ్ శానిటేషన్ యాప్ లో కూడా హెచ్2ఎస్ పరీక్షలు నిర్వహించి ఎక్కడా నీటి కలుషితం జరగకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. అదే విధంగా పిఆర్ వన్ యాప్ లో సరైన డేటా నమోదు చేయాలన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# పుట్ట గొడుగుల ద్వారా అదనపు ఆర్థిక ఆదాయం






**మహానంది, జూన్ 16, (రిపబ్లిక్ న్యూస్)**

పుట్టగొడుగుల పెంపకం ద్వారా మహిళలు అదనపు ఆర్థిక ఆదాయం పొందవచ్చని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. మహానంది సమీపంలోని వ్యవసాయ కళాశాలలో మహానంది, పాణ్యం మండలాలకు చెందిన మహిళలకు పుట్టగొడుగుల పెంపకంపై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం మార్కెట్లో పుట్టగొడుగులకు మంచి ఆదరణ ఉందన్నారు. శిక్షణ కార్యక్రమం కోసం వచ్చిన వారికి కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ ఎల్. విజయభాస్కర్, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఫరీదా, కో ఇన్వెస్టిగేటర్ డాక్టర్ గురివిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ వన్డేలో నెల్లూరు విజేత





**అనంతపురం స్పోర్ట్స్, జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ):**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో ఆర్ డి టి స్టేడియంలో వారం రోజులపాటు జరిగిన సీనియర్ సౌత్ జోన్ టోర్నమెంట్ నెల్లూరు జట్టు విజేతగా నిలిచింది. అనంతపురం జట్టు రన్నర్ గా గెలుపొందాయి. జిల్లా జట్టు ఆటగాళ్లు, క్రీడాకారుడు మచ్చ దత్త రెడ్డి, మహేందర్ రెడ్డి జిల్లా జట్టను గెలిపించలేకపోయారు. మచ్చ దత్త రెడ్డి, అర్జున్ తెందుల్కర్ లు అద్భుతంగా రాణించిన మిగతా బ్యాట్స్మెన్ లు రాణించకపోవడంతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.. ఏసీఏ సౌత్ జోన్ సీనియర్ వన్డే ఇంటర్ డిస్ట్రిక్ట్స్ విజేతగా నెల్లూరు జట్టు నిలిచింది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ సీనియర్ వన్డే ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ నెల్లూరు జిల్లా జట్టు 16 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచింది అనంతపురం జిల్లా జట్టు 8 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. నెల్లూరు ఒక్క వికెట్ తో విజయం సాధించి ట్రోఫీ ను స్వాధీనం చేసుకుంది. టాస్ గెలిచిన అనంతపురం బ్యాటింగ్ ఎంచుకుంది అనంత 2/4 ఓవర్లలో 295 పరుగులకు ఆలౌట్ అయింది .296 పరుగుల లక్ష్యాన్ని నెల్లూరు 49.4 ఓవర్లలో 296/9 చేసి ఒక్క వికెట్ తో విజయం సాధించింది. మరో మ్యాచ్ లో కర్నూలు, కడప జట్లు తలపడ్డాయి టాస్ గెలిచిన కడప బ్యాటింగ్ ఎంచుకుంది కడప 50 ఓవర్లలో 285/9 కడప బ్యాటర్లు ధనుష్ మరతాల 77, జయ వర్ధన్ 57, వంశీ కృష్ణ 29 పరుగులు చేశారు. కర్నూలు 286 పరుగుల లక్ష్యాన్ని చేధించడంలో తడబడి 33.5 ఓవర్లలో 179 పరుగులకు ఆలౌట్ అయింది దీంతో కడప 106 పరుగులతో విజయం సాధించింది. విజేతగా నిలిచిన నెల్లూరు జట్టుకు అనంతపురం జిల్లా కార్యదర్శి భీమలింగారెడ్డి, ఏసిఏ సౌత్ జోన్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సాగర్ చౌదరి, సీనియర్ రంజీ ప్లేయర్ షాబుద్దిన్, సీనియర్ ప్లేయర్ వెంకటేష్ ట్రోఫీను అందజేశారు.

# కూటమి పథకం – పేదలకు వరం

**ప్రతి ఇంటా సంతోషాల పంట**

**మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు**

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**సీఎంఆర్ఎఫ్ రూ.45.50 లక్షల చెక్కుల పంపిణీ**



**అనంతపురం, జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ):**

తల్లికి వందనం పథకం అమలుతో ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం 33 మంది లబ్ధిదారులకు 45 లక్షల 50 వేల రూపాయలు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఏడాది వ్యవధిలో 130 మందికి కోటి 70 లక్షల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందించామని తెలిపారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున సాయమందుతోందన్నారు. ఏ ఇంట చూసినా ఆనందం కనిపిస్తోందని మంత్రి నారా లోకేష్ కి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు వంటి హామీలు నెరవేర్చమన్నారు. అర్బన్ నియోజకవర్గంలో అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, అర్బన్ నియోజకవర్గంలో త్వరలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభిస్తామని తెలియజేశారు. రెండు రోజుల క్రితం ఐదు వేల మంది నిరుద్యోగులతో జాబ్ మేళా నిర్వహించి 1450 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అర్బన్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఏపీని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలబెడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అతిసార వ్యాధి నుంచి పిల్లలను రక్షించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం ప్రతినిధి జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ):**

అతిసార వ్యాధి నుంచి పిల్లలను రక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అతిసార వ్యాధి నుంచి మీ పిల్లలను రక్షించాలనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేయు విధానం, అతిసారా వ్యాధి ప్రమాద సంకేతాలు, అతిసారా వ్యాధి నివారణ చర్యలు, తదితర పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందఅన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్టాప్ డయేరియా యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఐఓ యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.




# దొంగలు సైతం దోచుకోలేని సంపద ఏదైనా ఉందంటే అది విద్య మాత్రమే.

**నందిగామ నియోజకవర్గంలో తల్లికి వందనం కింద 38,043 మంది తల్లులకు 15 వేల రూపాయలు చొప్పున 57 కోట్ల ఆరు లక్షల 45 వేల రూపాయలు అందజేశాం.**

**వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను నానా ఇబ్బందులు పెట్టారు. వారితో విద్యను బోధించడం తప్ప మిగతా పనులన్నీ చేయించారు.**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 16 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ నందు బాబు జగ్జీవన్ రామ్ బిల్డింగ్ వద్ద సోమవారం నాడు తల్లి వందనం క్రింద తల్లుల ఖాతాలకు నగదు జమ అయినందున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన తల్లిదండ్రులను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, కూటమి నేతలు మరియు నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులతో కలసి శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ చిత్రపటాలకు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించి విద్యారంగంలో నూతనశకానికి నాంది పలుకుతున్న యువనేత రాష్ట్ర విద్యాశాఖ ఐటీమాత్యులు నారా లోకేష్ ఈ రాష్ట్ర మంత్రిగా ఉండటం మన అదృష్టం. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎముకలు కొరికే చలిలో సైతం విదేశీ పెట్టుబడులకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు యువకునిలా పరుగులు పెట్టటం మనమందరం చూసాం. రాష్ట్రంలో యువత పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోకుండా వారికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకురావటం పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య శాఖమాత్యులు నారా లోకేష్ లకు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు. గత ముఖ్యమంత్రి మీకు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తానని చెప్పి ఆ తరువాత మాట మార్చి తల్లులు ఎంత మంది పిల్లలను చదివించిన నేను మాత్రం ఒక్కరికే అమ్మ ఒడి ఇస్తాను మీ ఇష్టం అని ఇచ్చిన హామీని గాలికి వదిలేసాడు, తల్లికి వందనం క్రింద తల్లుల ఖాతాలకు జమ కాబడిన నగదును దుర్వినియోగం చేయకుండా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్ ప్రణాళికను రూపొందించే విధంగా దృష్టి పెట్టాలని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు నేటి పరిస్థితులకు అనుగుణంగా భవిష్యత్తు రోజులలో వారి జీవనశైలికి బంగారు బాటలు వేసుకుని ప్రతి ఒక్కరూ నలుగురికి ఆదర్శప్రాయంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు ఆమె ఆశీస్సులు తెలియజేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, అధికారులు మరియు కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం హెచ్.మురవణి గ్రామంలో**

# గుప్త నిధుల తవ్వకాలు కలకలం





**%కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 16)**

పెద్దకడబూరు మండలం హెచ్.మురవణి గ్రామంలో గుప్త నిధుల తవ్వకాలు కలకలం రేపాయి.పోలీసులు గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు. గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు, సర్పంచి జానకమ్మ తండ్రి, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడైన దేవదానం ఆదివారం పట్టపగలే గుప్త నిధుల తవ్వకాలకు ప్రయత్నించినట్లు తెలిపారు. తవ్వకాల కోసం హైద్రాబాద్ కు చెందిన కాసాని శ్రీనివాసరావు, దుర్గా ప్రభాకర్, స్వామీజీ బాలరెడ్డితోపాటు గద్వాలకు చెందిన కృష్ణ అనే నలుగురిని రప్పించినట్లు పేర్కొన్నారు. హెచ్.మురవణి గ్రామ శివారులో బసవన్న గుడి సమీపంలో ప్రభుత్వం నిర్మించిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద తవ్వకాలకు క్షుద్ర పూజలు చేస్తుండగా అటుగా వెళుతున్న గ్రామస్థులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన పెద్దకడబూరు. ఎస్సై నిరంజన్ రెడ్డి హుటా హుటిన తన సిబ్బందితో వెళ్లి క్షుద్ర పూజలు తవ్వకాలకు చేస్తున్న దేవదానంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నలుగురు దుండగులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవదానం గతంలో కూడా ఇదే బసవన్న గుడి వద్ద అర్ధరాత్రి గుప్త నిధులు తవ్వుకుని సొమ్ము చేసుకున్నాడని అప్పుడు ఫిర్యాదు చేసిన దేవదానం కు నాయకుల అండదండలు ఉన్నందున పోలీసులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




**అనంతపురం, కూడేరు జూన్ 16 ( రిపబ్లిక్ న్యూస్ ):**

మండలంలోని బ్రాహ్మణపల్లి ఎన్ సి సి క్యాంపు కార్యాలయంలో సోమవారం నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఆదేశాలతో ఎన్ సి సి క్యాంపులో ఎన్సీసీ కేడెట్లకు సైబర్ మోసాలపై అనంతపురం సైబర్ విభాగం ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితులలో చోటు చేసుకుంటున్న పలు సైబర్ నేరాలపై నిపుణులైన సైబర్ సెల్ పోలీసులు తెలియజేశారు. అనంతరం కొరియర్ పేరుతో జరిగే మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ మోసాల గురించి క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930 కు ఫిర్యాదు చెయ్యాలి, నేరం జరిగిన గంటలోపు (గోల్డెన్ అవర్) ఫిర్యాదు చేస్తే ఎటువంటి సత్ ఫలితాలు వస్తాయి, ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి, మొదలగు విషయాలపై కేడెట్లను అవగాహన కల్పించారు. అనంతపురం పోలీస్ సైబర్ సెల్ సిబ్బంది మెర్సీ, పుష్పా , ఎన్సీసీ కేడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పంపిణీ చేసిన సర్పంచ్ మధు కేశన్న

**డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించిన ఎన్ కొంతలపాడు సర్పంచ్ మధు కేశన్న**




**ఓర్వకల్లు మండలం 16 రిపబ్లిక్ న్యూస్**

ఓర్వకల్లు మండలంలోని సర్పంచ్ మధు కేషన్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు సర్పంచ్ మాది కేశన్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్టును పంపిణీ చేశారు అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎన్ కొంతలపాడు సర్పంచ్ మధు కేశన్న మాట్లాడుతూ పుస్తకాలు బ్యాగు బెల్ట్ బూట్లు సాక్షులు ప్రతిరోజు ఉపయోగించుకోవాల నీ విద్యార్థులకు పంపిణీ చేశారు ప్రతిరోజు పాఠశాలకు వచ్చినప్పుడు వీటిని వినియోగించుకోవాలని కోరారు సమ దుస్తులు ప్రభుత్వం పంపిణీ చేయడం వలన సమ భావన విద్యార్థుల్లో పెంపొదించడానికి దోహదం చేస్తుందన్నారు పాఠశాలలో పర్సనల్ ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు చక్కటి క్రమం శిక్షణ మరియు డొక్కా సీతమ్మ భోజనం పథకం ద్వారా రుచికరమైన భోజనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు కేషన్ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇస్కాన్ మందిరంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పూజలు..





**నంద్యాల.. జూన్ 16(రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల పట్టణంలోని %వాదీ×% కాలనీలో ఉన్న అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) కు సందర్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పూజలు చేశారు.ఇస్కాన్ మందిరంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ శ్రీ కృష్ణ బలరాములను, శ్రీల ప్రభుపాదుల వారిని దర్శించుకున్నారు.మందిరంలో జరిగే సేవా కార్యక్రమాలను వివరంగా మందిర అధ్యక్షులైన శ్రీమాన్ రఘువంశ రామదాసు గారిని అడిగి తెలుసుకున్నారు.మందిరంలో జరిగే కార్యక్రమాలను చూసి చాలా సంతోషించారు.ఇస్కాన్ నంద్యాల మందిర అధ్యక్షులైన రఘువంశ వంశ రామదాసు భవిష్యత్తులో కట్టబోయే ఇస్కాన్ మందిరం నిర్మాణం కొరకై స్థలం గురించి ఎంపీతో చర్చించారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఇస్కాన్ నంద్యాల మందిర భక్త బృందము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఇస్కాన్ మందిర భక్త బృందం శ్రీమాన్ రఘువంశ రామదాస్, శ్రీమాన్ చరణారవింద దాస్, శ్రీమాన్ ఏకనాథ కృష్ణ దాస్ తదితరులు ఉన్నారు.